

వివరాలు లోపలి పేజీల్లో...

# అంబరాన్నంటుతున్న బతుకమ్మ సంబురాలు

శ్రీ చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 15, అక్టోబర్ 2026 16 పేజీలు





2వ పేజీలో...

# ఎమ్మెల్సీ ఎన్నికపై రాజకీయ పార్టీల.. ఫోకస్

## కోఆర్డినేటర్ల నియామకం

## కొనసాగుతున్న ఓటర్ల నమోదు

## ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్, బిఆర్ఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై రాజకీయ పక్షాలు ఫోకస్ పెట్టాయి. ఒకవైపు ఓటర్ల నమోదు మరోవైపు ప్రచార ఘట్టం కొనసాగుతుంది. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరుతున్నారు. ఏ ఏ గ్రామంలో ఎంతమంది పట్టభద్రులు ఉన్నారు వివరాలను సేకరిస్తూ నమోదును వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్ లను నియమించింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధిష్టానం కోఆర్డినేటర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఓటర్ల నమోదు, ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో కోఆర్డినేటర్లను నియమించారు. వీరంతా ఓటర్లను నమోదు చేయించడంతోపాటు ప్రచారం విస్తృతంగా చేసి ఆయా జిల్లాల్లో నాయకులను సమన్వయపరిచి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేలా కృషి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని టీపీసీసీ ఆదేశించింది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10, నియోజకవర్గాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోఆర్డినేటర్లను నియమించి ప్రచారం, ఓటర్ల నమోదుపై దృష్టి సారించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం




## ప్రతి ఎకరానికీ

# సీతారామ జలం

**పాపకొల్లు టన్నెల్ నిర్మాణమే కీలకం !!**

**1.959 కి.మీ. సొరంగమే గేట్‌వే !!**

**భూసేకరణ ముడి ఎప్పుడు వీడేను !?**

**19ఆర్, 20ఆర్ డిస్ట్రిబ్యూటరీల పనులకు మోక్షమెప్పుడు !?**

**జూలూరుపాడు, ప్రభాతవార్త :** సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జూలూరుపాడు మండలంలోని ప్రతి ఎకరా ఆయకట్టుకు గోదావరి జలాలు అందాలంటే పాపకొల్లు అటవీ ప్రాంతంలో నిర్మిం చాల్సిన టన్నెల్ అత్యంత కీలకం... ప్రధాన కాలువలో గుట్టల మధ్య సుమారు 1.959 కిలోమీటర్ల సొరంగ మార్గం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఒకవైపు టన్నెల్ అలైన్‌మెంట్, మరోవైపు భూసేకరణ ప్రక్రియ.. ఇంకో వైపు ప్రధాన కాలువ నుంచి నీటిని ఆయకట్టు భూములకు చేర్చే 19ఆర్, 20ఆర్ డిస్ట్రిబ్యూటరీలు, వాటి మైనర్లు, సబ్‌మైనర్లు పూర్తికావాల్సి ఉంది. ఈ కీలక లింకులన్నీ కొలిక్కి వస్తేనే సీతారామ జలాల అసలు ప్రయోజనం మండల రైతులకు అంద నుంది. దీంతో "పాపకొల్లు గేట్‌వే ఎప్పుడు తెరుచుకుంటుంది !?" అన్నదే రైతుల ముందున్న ప్రధాన ప్రశ్నగా మారింది...

సీఎస్‌లో...

# నైట్ డ్యూటీ డాక్టర్ డుమ్మా

**అత్యవసర సేవలు గాలిలో**

**నైట్ డ్యూటీలో వైద్యులు ఎక్కడ?**

**అత్యవసర సమయంలోనూ 'రేపు రండి'అంటూ సమాధానం**

**ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నైట్ డ్యూటీ వ్యవస్థపై ప్రశ్నలు**

ఖమ్మం వైద్య విభాగం (ప్రభాతవార్త )

పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్యం అందించాల్సిన ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నైట్ డ్యూటీ వైద్యుల అందు బాటుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు వెంటనే వైద్య సేవలు అందాల్సి ఉండగా, రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం తెల్లవారు జామున ఒక సమాజ సేవకుడు ఒక బాధితుడిని చికిత్స కోసం ప్రభుత్వ



సీఎస్‌లో...



16లో...

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

## ఎమ్మెల్సీఎన్నికపై రాజకీయ పార్టీల ఫోకస్

### మొదటి పేజీ తరువాయి..

చేయడంతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు కల్పిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ అధిష్టానం సూచించింది. అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో కోఆర్డినేటర్లు ప్రచార పర్వాన్ని ఊతృతం చేయనున్నారు. భారత రాష్ట్ర సమితి కూడా గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తుంది. మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో సమావేశాలను నిర్వహిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభివృద్ధిని గెలిపించుకునేందుకు వ్యూహారచనలు చేస్తుంది. ఆయా నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ఇన్చార్జిలు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఇంతకుముందు గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా నమోదైన వారి ఫోన్ లకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థి పక్షాన సమాచారం అందజేస్తున్నారు. ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రచారం చేసేందుకు నిర్ణయించింది. నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ప్రభుత్వము విఫలమైందని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సైతం కల్పించడంలో పూర్తిగా విఫలమైందనే విషయాలను గ్రాడ్యుయేట్స్ కు తెలియపరిచేలా కార్యాచరణను భారత రాష్ట్ర సమితి రూపొందించింది. నిరుద్యోగ యువతను ఆకట్టుకునే పనిలో నిమగ్నమైంది. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఆ పార్టీ అధిష్టానం అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తుంది. త్వరలో ప్రకటించే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామాల్లో ఓటర్ల నమోదుపై గ్రాడ్యుయేట్స్ కు అవగాహన కల్పిస్తున్నారు. ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా దరఖాస్తులు చేసుకునేలా వివిధ రాజకీయ పక్షాల నాయకులు చర్యలు తీసుకుంటున్నారు.

# సింగరేణి బకాయిలు చెల్లించకుంటే బొగ్గు సరఫరా బంద్!

**కార్మికుల లాభాల వాటాలో కోత విధించడం అన్యాయం**

**రూ.59 వేల కోట్ల బకాయిలపై ప్రభుత్వానికి ఏఐటీయూసీ అల్టిమేటం**

**రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరిమి హెచ్చరిక**




**కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులకు న్యాయమైన లాభాల వాటా కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం కొనసాగితే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేసే దిశగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బుధవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి వాస్తవ లాభాలను వెల్లడించకుండా రూ.1,754 కోట్ల లాభాలనే ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందని నాయకులు పేర్కొన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కార్మికులకు 34 శాతం లాభాల వాటా ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు ఆర్జిస్తున్నప్పుడు వారికి న్యాయమైన వాటా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సింగరేణికి జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటి చెల్లింపుపై తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ బకాయిల వసూలు కోసం విద్యుత్ సౌధ ముట్టడి చేపట్టామని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన లేదని విమర్శించారు. లాభాల వాటా నిర్ణయించే ముందు గుర్తింపు సంఘంతో చర్చించకపోవడాన్ని తప్పుబట్టారు. సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలను పక్కనపెట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాత్రమే చర్చించడం సమంజసం కాదన్నారు. సమ్మె నోటీసులో పొందుపరిచిన 24 డిమాండ్లను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, సంస్థలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి కార్మికుల సమస్యలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. సీఎస్ఆర్ నిధులను సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణతోపాటు సంస్థ ప్రయోజనాల కోసం ఐక్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి, జక్కుల గట్టయ్య, క్రిస్టోఫర్, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, నాగయ్య, పిట్ కార్యదర్శులు నరేష్, కమల్, నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై స్పీడ్.. చేతల్లో చూపిన కార్పొరేటర్!

**60వ డివిజన్‌లో తాగునీటి కష్టాలకు పరిష్కారం**

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహకారంతో ఒక్కరోజులో మూడు బోర్లు**

**అభ్యర్థన అందిన వెంటనే స్పందించిన భీమ శ్రీవల్లి శ్రీధర్**

**కొత్తగూడెం అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణమే స్పందిస్తూ 60వ డివిజన్ కార్పొరేటర్ భీమ శ్రీవల్లి శ్రీధర్ చొరవ చూపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో తాగునీటి ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రజలకు ఊరట కల్పించేలా ఒక్కరోజులోనే మూడు బోర్ల ఏర్పాటుకు కృషి చేశారు. డివిజన్‌లో నెలకొన్న నీటి సమస్యను జర్నలిస్ట్ ఆమె దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన కార్పొరేటర్



ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజల అవసరాన్ని గుర్తించి వేగంగా స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సమస్య తెలిసిన వెంటనే స్పందన..**

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ భీమ శ్రీవల్లి శ్రీధర్ ఆలస్యం చేయకుండా పరిష్కారానికి ప్రయత్నించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహకారం తీసుకొని మూడు బోర్ల ఏర్పాటుకు కృషి చేశారు. సాధారణంగా ప్రజా సమస్యల పరిష్కారానికి రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితుల్లో, ఒక్కరోజులోనే బోర్లు ఏర్పాటు కావడం స్థానికులకు ఉపశమనం కలిగించింది.

**రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యం..**

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామా లేదా అనే అంశంతో సంబంధం లేకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి సాధ్యమైనంత త్వరగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**మాటలకంటే చేతలే ముఖ్యం!**

ప్రజల కనీస అవసరమైన తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించి మూడు బోర్ల ఏర్పాటుకు సహకరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు, చొరవ చూపిన కార్పొరేటర్ భీమ శ్రీవల్లి శ్రీధర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని పేర్కొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సంగిశెట్టి యశోదమ్మ ఆకస్మిక మృతి

**సంతాపం తెలిపిన 5వ వార్డు కౌన్సిలర్ బానోత్ ప్రసాద్**

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సంగిశెట్టి యశోదమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో 5వ వార్డు కౌన్సిలర్ బానోత్ ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ యశోదమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి బాధలో పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు యశోదమ్మ సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో యశోదమ్మ చురుగ్గా పని చేసి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అత్యధిక వార్డుల గెలుపునకు కృషి చేసారన్నారు. యశోదమ్మ మృతి కాంగ్రెస్ పార్టీ కీ తీరని లోటు అని అన్నారు

## శ్రీ మహా చండీ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**ఏన్కూరు, అక్టోబర్ 14, ప్రభాత వార్త**

శ్రీ విజయ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఏన్కూరు మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా..మండల కేంద్రంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో నాలుగో రోజు శ్రీ మహా చండీ దేవి అమ్మవారిని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల ప్రభావత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, వేముల రమేష్, చందమామ నరసింహారావు, మాదినేని అశోక్, మాదినేని లెనిన్, శ్రీదేవి శరన్నవ రాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

కామేపల్లి మండలం పండి తాపురం గ్రామంలో గురువా రం క్యాన్సర్ స్క్రీనింగ్ శిబి రం నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు బుధవారం తెలిపారు. ముత్యాల లాలయ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ స్క్రీనింగ్ ఉచిత శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలోనే క్యాన్సర్ ను గుర్తించి జీవితాన్ని కాపాడుకోవాలని కోరారు. ముందస్తు గుర్తింపుసరైన చికిత్స అన్నారు. మంచి ఆరోగ్యం మెరుగైన జీవితం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముత్యాల రామయ్య విమలాదేవి సహాయంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ కు చెందిన గూడూరు సత్యనారాయణ తెలిపారు. వివరాలకు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ ఫోన్ నెంబర్ 9866519554ను సంప్రదించాలని వారు కోరారు.

## టిడిపి కార్యాలయంలో అంబరాన్నంటిన 5వ రోజు అట్లబతుకమ్మ సంబరాలు!

**ఖమ్మం అర్బన్, అక్టోబర్14(ప్రభాతవార్త)**

ఖమ్మం టిడిపి కార్యాలయంలో అట్ల బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ చుట్టూ సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ సందడి చేశారు. భక్తి గీతాలకు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ తమ ఆనందోత్సాహాలను చాటుకున్నారు. రంగురంగుల గాజుల అందాలు, మహిళల కోలాట విన్యాసాలు, బతుకమ్మ పాటలతో కార్యాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళల సామూహిక నృత్యాలు, భక్తుల సందడితో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్

**వైరా టౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త)**

వైరా లో నిర్మాణం జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఖాపా చంద్రకళ మురళీకృష్ణ పరిశీలించారు. టీఎస్ ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకుల పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు బిల్డింగుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నత్తనడక నడుస్తున్నాయని కాంట్రాక్టర్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయకపోతే. అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రింగ్ రోడ్డు సెంట్రల్ నుండి వైరా రిజర్వాయర్ కి వెళ్లే రహదారిని పరిశీలించారు. రిజర్వాయర్ గుట్టపై



టూరిజం అభివృద్ధికి రహదారికి నిధులు మంజూరు చేయటం జరిగిందని వాటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ కాప



చంద్రకళ మురళీకృ ష్ణకమీషనర్ రామచంద్రరావు ను మున్సిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది పాలకవర్గం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కలెక్టర్ పర్యటన

**వైరా టౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఒకటి నుంచి 12వ తరగతి వరకు వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల హై స్కూల్ ప్రైమరీ స్కూల్లో ఉండే విధంగా సుమారు వెయ్యి మంది విద్యార్థులకు సరిపడే విధంగా భవన నిర్మాణం నమూనాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా 13వ వార్డులో ఉన్న గొట్టబడి పాత డిజైన్ని ఉండే విధంగా అదే డిజైన్తో రీ మోడల్ చేసి వెనక భాగాన కొత్త భవనం ఏర్పాటు చేసేందుకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు అనంతరం వైరా రిజర్వాయర్ వద్దకు వెళ్లి వైరా రింగ్ రోడ్డు నుండి రిజర్వాయర్ మీదుగా తల్లాడకు కలిసే విధంగా రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన మ్యాపును అధికారులు చూపించారు రెండు గుట్టల మధ్య తీగల బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు కూడా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు అనంతరం ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులు



వద్దకు వెళ్లి పనులను పరిశీలించారు పునాదులు మట్టితో నింపేందుకు మనం లేకపోవడం వల్ల పనులు లాగేయని కాంట్రాక్టర్ చెప్పడంతో మట్టి తోలేందుకు కొనిజర్ల తాసిల్దార్ కు చెప్పడం జరిగిందని ఎందుకు చర్యలు చేపట్టలేదు అంటూ ఫోన్లోనే కొనిజర్ల తాసిల్దార్ అరుణపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వైరా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలెక్టర్ దివాకర్ ను కలవడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర ప్రభుత్వ భూములు వెంటనే గుర్తించాలని రిజర్వాయర్ పక్కన ఉన్న భూములు ఆక్రమణకు గురయ్యాయి అందుతున్న ఫిర్యాదులు నేపథ్యంలో వెంటనే ఆ



భూముల ఆక్రమాణం సంబంధించిన సర్వే నిర్వహించాలని నిర్మించి మున్సిపాలిటీకి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే విధంగా కేటాయించాలని తాసిల్దార్ సురేష్ను ఆదేశించారు అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడ వెనకకు తక్కువవద్దని అధికారులు సమస్యను వెంటనే తన దృష్టికి తీసుకొని వస్తే ఆదేశాలు వెంటనే ఇస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తాసిల్దార్ సురేష్ కమిషనర్ రామచంద్రరావు ఆర్ అండ్ బి ఇరిగేషన్ ఎడ్యుకేషన్ అధికారులు, నాయకులు కాపా మురళీకృష్ణ పాల్గొన్నారు

# పినపాక లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తల్లాడ అక్టోబర్ 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు





రామాలయం బీసీ కాలనీ లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు సర్పంచ్ గుర్రం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తుండగా మహిళలతో కలిసి సర్పంచ్ కూడా బతుకమ్మ ఆడారు చిన్నారులతోపాటు పెద్దలు కూడా కోలాటం లో భాగస్వాములు సంస్కృతి సాంప్రదాయాలు అద్దం పట్టే విధంగా కోలాటంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీమణి కవిత, ఉపసర్పంచ్ స్వరూప రాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆళ్ల త్రివేణి, తోటకూర కృష్ణకుమారి, దూదిపాల భారతమ్మ, వార్డు మెంబర్ నర్వనేని లక్ష్మీ, కుమారి, రేణుక, చిలకమ్మ, ఆదిలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత, కళావతి, మమత తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో వీధుల్లో బోర్డు లు ఏర్పాటు....
## ఐదు వార్డుల్లో 60 బోర్డులు ఏర్పాటు....



**సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో గత కొన్ని సంవత్సరాల నుంచి వీధులకు గుర్తింపు లేక ఉంటున్నాయి. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, ఆధ్వర్యంలో కమిషనర్ కే నరసింహం, నూతన పాలకవర్గం మున్సిపాలిటీలోని రాజీవ్ నగర్, కృషి బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ నగర్, విరాట్ నగర్, అయ్యగారి పేట, ప్రాంతాల్లో బుధవారం వీధులకు నెంబర్లువేసి దాదాపు 60 బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అయ వార్డులలో బోర్డులకు నెంబర్లు వేయటం వల్ల అయ వార్డులలో నివాసం ఉండే ప్రజా ప్రతినిధులు గాని, ఉద్యోగులనుగాని, ముఖ్యమైన వారిని గాని, కొత్తవారు గానీ, ఈ బోర్డు నెంబర్ల ఆధారంగా ఈజీగా గుర్తించటానికికుదురుతుందని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకొని ఈ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అయ వీధులలో కొరియర్ల గాని, పోస్టు లెటర్లో తో పాటు, ముఖ్యమైన సమాచారం కూడా అందించటానికి వీలుగా ఉంటుందని మున్సిపాలిటీ వారు వ్యక్తం చేయడం జరిగింది. ఈ బోర్డులు ఏర్పాటు చేయడంలో ఆయా వార్డు కౌన్సిలర్లు బొంతు వేణు, స్వీట్స్ దేవి శ్రీను, జగన్నాథం శీను, షరీఫ్, రాజు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమలపాషా, దామెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపించుకోండి.
# కాంగ్రెస్‌పై బురదజల్లడం కాదు.
## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 14.**



నీయోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులపై వస్తున్న ఆరోపణలను ముందుగా నిరూపించుకోవాలని, ప్రతి అంశంలో కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు అన్నారు. జానంపేటలో పార్టీ కార్యాలయం నుంచి బుధవారం ఆయన మాట్లాడుతూ మణుగూరులోని కొన్ని ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని,అక్కడ పంటలు సైతం సాగు చేస్తున్నారనే వార్తలు ఇటీవల వైరల్ అవుతున్నాయని,ఈ వార్తల్లో నిజానిజాలు ఏమిటో బిఆర్ఎస్ నాయకులు ముందుగా తెలుసుకోవాలని సూచించారు.వారి పైన వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా,కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం తగదన్నారు. ముందుగా మీపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. సంపాదించిన ఆస్తులు న్యాయబద్ధంగా వచ్చాయా? కబ్జాలతో వచ్చాయా? అన్న విషయాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో విమర్శలు,ప్రతి విమర్శలు సహజమని, అయితే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం సరైన పద్ధతి కాదని పేరం వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.

# తాలిపేరులో పడి యువకుడు మృతి

**చర్ల,అక్టోబర్ 14,( ప్రభాతవార్త )**

మండలం పరిధిలోని తేగడ తాలిపేరులో స్నానానికి వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.స్థానిక గొల్లకట్ట గ్రామానికి చెందిన భవానీ మాల వేసిన వారితో కలిసి తాలిపేరులో స్నానానికి వెళ్లిన దగ్గుపల్లి వెంకటేశ్వర్లు (14) ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు. విషయం తెలుసుకున్న సిఐ.రాజువర్మ ఎస్ఐ నర్సిరెడ్డి లు హుటాహుటిన తాలిపేరు నదికి వెళ్లి స్థానిక మత్స్యకారుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీసు పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టారు. దసరా ఎ ం డ ు గ సమయంలో ఈ ఘటన జరగడంపై గొల్లకట్ట వీధిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడులు

## జెసిబి, లారీ పట్టివేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులదాడులు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లు, ఇసుక లోడ్ చేస్తున్న జేసీబీలపై టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు సుమన్, రామకృష్ణ బుధవారం స్వయంగా దాడులు నిర్వహించారు. మండలంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ అధికారులు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇసుక



లోడ్ చేస్తున్న జేసీబీలతో పాటు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పట్టుబడిన టిప్పర్లు, జేసీబీలను తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఈ దాడులు స్పష్టం చేస్తున్నాయి. మండలంలో అక్రమ ఇసుక



రవాణాకు అడ్డుకట్ట వేసి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదనే సంకేతాలను ఈ తనిఖీల ద్వారా టాస్క్ ఫోర్స్ అధికారులు ఇచ్చారు.




## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు
## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
## డాక్టర్ తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం :ప్రభాత వార్త (అక్టోబర్ 14)

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో బుధవారం పర్యటించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ కార్డుల కంపెనీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రజలకు రేషన్ కార్డులు అందజేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ లచ్చిగూడెం సర్పంచ్ శీలం కమల రామచంద్రుని పేట సర్పంచ్ కంగాల నాగయ్య మారాయిగూడెం ఉప సర్పంచ్ అపక గోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముర్రం వీరభద్రం అపక శ్రీను నాగయ్య వెంకటేష్ రేషన్ డీలర్ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఐటీడీఏలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పీవో బి. రాహుల్ దంపతులు

### సంప్రదాయ ఆటపాటలతో సందడిగా మారిన గిరిజన మ్యూజియం ప్రాంగణం



భద్రాచలం కల్చరర్, అక్టోబర్ 14(ప్రభాతవార్త):

తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. దసరా పండుగను పురస్కరించుకుని ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం ఆవరణలో నిర్వహించిన ఈ సంబరాలు పూల పరిమళాలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో పండుగ శోభను సంతరించుకున్నాయి. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఆయన సతీమణి మనీషా రాహుల్‌తో పాటు మహిళా అధికారులు, ఉద్యోగులు బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి పూలు సమర్పించారు. ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాల మహిళా ఉద్యోగులు, నివాస గృహ సముదాయాల్లోని కుటుంబ సభ్యులు, ఐసీడీఎస్ మహిళలు చిన్నాపెద్దా తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ



బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యత, ఆత్మీయత, సాంస్క ృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా సంబరాలు కొనసాగాయి. ఐటీడీఏ ప్రాంగణంలో మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాలను భద్రాచలం న్యాయమూర్తి కూడా తిలకించారు. వివిధ శాఖలకు చెందిన యూనిట్ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో గురుకులం అరుణకుమారి, గిరిజన సంక్షేమ శాఖ డీడీ చందన, ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి, ఈఈ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకు వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సాయం



భద్రాచలం క్రైమ్, అక్టోబర్ 14(ప్రభాత వార్త):

వైద్య చికిత్స పొందుతున్న భద్రాచలానికి చెందిన వెంకటరమణకు వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించింది. ఇటీవల అస్వస్థతకు గురైన వెంకటరమణ వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని ఆమె కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాలని ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ మేరకు భద్రాచలం సీఐ సట్ల రాజు చేతుల మీదుగా వెంకటరమణ భర్త సోమయ్యకు రూ.10 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 14)



దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల ముత్యాలరావు (64) అనే రైతు అప్పులు బాధ తాళలేక బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు ముత్యాలరావు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాడు తన తనకున్న సొంత పొలంతో పాటు మరో ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలను చవిచూస్తున్నాడు ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా వ్యవసాయం చేయగా అందులో కూడా నష్టం వాటిల్లుతుందని భావించి అప్పుల పాలయ్యానని మనస్థాపం చెంది తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు మృతుని భార్య ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కొమరం భీమ్ విగ్రహం ఏర్పాట్లను పరిశీలించిన తహసిల్దార్



దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 14 )

దుమ్ముగూడెం మండలం ములకపాడు జంక్షన్ లో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆదివాసీల ఆరాధ్య దైవం పోరాట యోధుడు కొమరం భీం విగ్రహ ఏర్పాటు పనులను దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం అశోక్ కుమార్ బుధవారం పరిశీలించారు అక్టోబర్ 22 న విగ్రహ ఆవిష్కరణ సమీపిస్తున్నందున త్వరతి గతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు కొమరం బీమ్ విగ్రహం పక్కనే నూతనంగా నిర్మిస్తున్న కొమరం బీమ్ షెడ్ నిర్మాణ పనిని పరిశీలించిన అయన ఈ ప్రాంత ప్రయాణికులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని మంచి కార్యక్రమం చేపట్టారని అభినందించారు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించి విగ్రహం శంకుస్థాపనకు ముఖ్య అతిధిగా హాజరయ్యారని విగ్రహ ఆవిష్కరణకు కూడా హాజరు కావాలని తహసిల్దార్ కార్యాలయం లోతహసీల్దార్ ని, డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబుని ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక కమిటీ నాయకులు కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు ఈ కార్యక్రమంలో ఐక్య కార్యచరణ వేదిక కమిటీ గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు కన్వీనర్ కుంజ శ్రీనివాసరావు ఆదివాసి నాయకులు సోయం కామరాజు తెల్లం హరికృష్ణ సొంది మల్లుదొర సర్పంచులు కురసం రవి పొడియం సుబ్బారావు నాయకులు తునికి కామేశ్వరరావు పెనుబల్లి చంటి కోయ నరసాపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# బేటీ బచావో - బేటీ పడావో 50 మంది బాలింతలకు బేటీ కిట్ల పంపిణీ

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్13(ప్రభాత వార్త )

జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి పాలేటి ప్రమీలా ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం (బేటీ జన్మోత్సవం) కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ శ్రీజా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన 50 మంది బాలింతలకు బేటీ జన్మోత్సవం కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ఆడపిల్లలకు అవసరమైన దుస్తులు, టవల్స్, ఇతర



నిత్యావసర వస్తువులతో పాటు పండ్లను కూడా అందించారు. ఆడపిల్లల జననాన్ని గౌరవిస్తూ, వారి పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం, బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఆడపిల్లలు కుటుంబానికి, సమాజానికి గర్వకారణమని, బాలికల జననాన్ని ఆనందంగా స్వాగతించాలని, బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలికల పట్ల వివక్షను తొలగించి, వారి ఆరోగ్యం, విద్య, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి. నస్రీన్, జెండర్ స్పెషలిస్టులు పి. ప్రమీలా, ఆర్. వాసంతి, ఎస్ఎఫ్ఎల్ కె. సతీష్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కొమినేని బాబు , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 14(ప్రభాత వార్త )



అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ నెంబర్ అన్నం శ్రీనివాసరావు ఒక అనాధ శవానికి బుధ వారం అంత్యక్రియ నిర్వహించారు. ఇటీవల టూ టౌన్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని సుమారు వయసు 40 సంవత్సరాల వ్యక్తి మృతి చెంది ఉండగా మృతదేహాన్ని టూ టౌన్ పోలీసులు మార్చురీకి తరలించి భద్రపరిచినారు. ఇప్పటివరకు మృతదేహం కోసం ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన టూ టౌన్ పోలీస్ వారు పోస్టుమార్టం చేయించి మున్సిపల్ అధికారులకి సమాచారం ఇచ్చి అన్నం ఫౌండేషన్ కూడా సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మున్సిపల్ అధికారుల టూ టౌన్ ఎస్ఐ వెంకటేష్ సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనపరచుకొని ప్రకాష్ నగర్ వైకుంఠధామం లో తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

## రామ్మూర్తి ఆర్థిక సహాయం

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 14(ప్రభాత వార్త )

ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యుడు రామ్మూర్తికి యూనియన్ నుండి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రామ్మూర్తిని యూనియన్ సభ్యులు పరామర్శించారు. యూనియన్ ఉపాధ్యక్షుడు పాషా మంచి మనసుతోటి ఎప్పుడు ఎవరికి ఇబ్బంది ఉన్నా సాయం చేసే వ్యక్తి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి పాషా వ్యక్తిగతంగా 5000 రూపాయలు రామ్మూర్తి ఫ్యామిలీకి అందజేశారు. ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా యూనియన్ యూనియన్ తరపు నుంచి యూనియన్ సభ్యులు యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటామని రామ్మూర్తి కుటుంబ సభ్యులకి యూనియన్ సభ్యులు మనోధైర్యం అందించారు. యూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ప్రెసిడెంట్ కిషన్ వైస్ ప్రెసిడెంట్ పాషా మరో వైస్ ప్రెసిడెంట్లు భద్రం, గిరి, ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ జాయింట్ సెక్రటరీలు నరసరావు హనుమంతు, ఈసీ నెంబర్స్ వెంకటేష్ ఫయాజ్ వడ్లకొండ శీను అంజి శ్రీకాంత్ స్వామి కాజా సీతారామరావు హాస్పటల్లో పరామర్శించారు.

# శారీరక ఆరోగ్యంతో పాటే మానసిక ఆరోగ్యమూ ముఖ్యం

### డీఎంహెచ్ఓ డా. డి. రామారావు

### ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు - మానసిక సమస్యలపై అవగాహన ప్రతిజ్ఞ

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 14(ప్రభాత వార్త )

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అత్యంత కీలకమని, జిల్లా ప్రజలంతా మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ డి. రామారావు పిలుపునిచ్చారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం ఐ డి ఓ సి జిల్లా కార్యాలయంలో అధికారులతో కలిసి మానసిక ఆరోగ్యంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది "మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు" అనే నినాదంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్యం అంటే కేవలం ఎలాంటి వ్యాధులు లేకపోవడం మాత్రమే కాదని, నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పని సామర్థ్యంతో సమాజ శ్రేయస్సుకు తోడ్పడటమే అసలైన మానసిక ఆరోగ్యమని వివరించారు. మానసిక సమస్యల ప్రధాన లక్షణాలు:



నిరంతరం తీవ్రమైన విచారం, ఆందోళన లేదా భయం వెంటాడటం నిద్రలేమి లేదా అతిగా నిద్రపోవడం ఆకలి మందగించడం, రోజువారీ పనులపై ఆసక్తి లేకపోవడం తీవ్రమైన కోపం, చిరాకు మరియు అసహనం పెరగడం మత్తు పదార్థాలకు, ఆల్కహాల్కు బానిస కావడం ఆత్మహత్య ఆలోచనలు రావడం మానసిక ఆరోగ్య పరిరక్షణకు మార్గాలు: మనసు విప్పి మాట్లాడండి: బాధ, ఒత్తిడి కలిగినప్పుడు మౌనంగా ఉండకుండా కుటుంబ సభ్యులు, ఆత్మీయులు లేదా స్నేహితులతో పంచుకోండి. ఆరోగ్యకరమైన జీవనశైలి: రోజుకు 7 నుండి 8 గంటల ప్రశాంతమైన నిద్ర, సమతుల్య పౌష్టికాహారం, నిత్యం 30 నిమిషాల పాటు వ్యాయామం, యోగా లేదా ధ్యానం అలవర్చుకోండి. మొబైల్, మత్తుకు దూరం: స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా వాడకాన్ని నియంత్రించుకోండి. మద్యం, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి. సానుకూల దృక్పథం: ఇష్టమైన పనులకు సమయం కేటాయిస్తూ, ప్రకృతి ఒడిలో గడపడం ద్వారా మనశ్శాంతిని పొందండి. అపోహలు వీడండి: మానసిక సమస్య అనేది బలహీనత కాదు; ఇది జ్వరం, మధుమేహం (షుగర్) లాంటి ఒక సాధారణ ఆరోగ్య సమస్య మాత్రమే. దీనికి శాస్త్రీయ చికిత్స అందుబాటులో ఉంది. జిల్లాలో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు: ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మానసిక వైద్య నిపుణులు (సైకియాట్రిస్ట్) అందుబాటులో ఉన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో టెలిమానస్ ద్వారా కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. టెలిమానస్ ఉచిత హెల్ప్‌లైన్: 14416 (24 గంటలు అందుబాటులో ఉంటుంది) ఆరోగ్య సమాచారం కోసం: 104 హెల్ప్‌లైన్ ఎవరికైనా మానసిక ఒత్తిడి లేదా ఆత్మహత్య ఆలోచనలు వస్తే తక్షణమే సమీప వైద్యులను లేదా టెలి మానస్ టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. "మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుందాం – ఆనందకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ అరుణ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సోహెల్, పరిపాలనాధికారి (తిపి) మమత, డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డెమో కె.వి. రాజు, డిపిహెచ్ఎన్ఓ శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు వేణుగోపాల్, ఖాదర్ బి, గీత, డిపిఎంఒ కృష్ణ, హెచ్ఈఓలు పుల్లయ్య, సత్యనారాయణ, నరేంద్ర వారి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ

### (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలు:

### పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు దేశ శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలుపోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసుల ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు. వ్యాసరచన పోటీలు విద్యార్థులకు(12వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల కోసం )1. సైబర్ నేరాల నివారణలో పోలీసు పౌరుల యొక్క పాత్ర2. డ్రగ్స్ నిర్మూలన: నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరుడిగ్రీ మరియు అంతకంటే పై స్థాయి విద్యార్థుల కోసం1. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర2. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్రపోలీస్ సిబ్బందికి రెండు కేటగిరీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కేటగిరీ-1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు1. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు?2. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర మీడియాకు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దాని సద్వినియోగం చేసుకోవడం ఎలాకేటగిరీ-2: ఎస్ఐ మరియు పై స్థాయి అధికారులకు1. పౌరులమన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి2. క్షేత్రస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడంతెలుగు పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. రక్త దాన శిబిరా లు, సై కిల్ ర్యా లీలు:



పోలీస్ అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. సైకిల్ ర్యాలీల్లో యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయనున్నారు. అమరవీరుల కుటుంబాల పరామర్శ:పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫోటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే పై స్థాయి అధికారులు గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు:పోలీస్ అమరవీరుల త్యాగాలు, పోలీసుల విధులు, ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్స్, ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు. పాల్గొనేవారు 3 ఫోటోలు మరియు 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ రూపొందించి సమర్పించాలి. ఫోటోలు 10 8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్స్, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు. ఫోటోలు, షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీస్ పి ఆర్ వో (8712659256) కార్యాలయంలో అందజేయాలి. అక్టోబర్ 21న స్మృతి పరేడ్అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా"స్మృతి పరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలను పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లోని స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ చర్యలపై సమీక్ష

**పరీక్షలు, కౌన్సెలింగ్ సేవలను బలోపేతం చేయాలి**
**సిబ్బందికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచనలు**




కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త: జిల్లాలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కార్యక్రమాల అమలు, పురోగతిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఎయిడ్స్, కుష్టు వ్యాధి నివారణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ వివిధ కేంద్రాల పనితీరును సమీక్షించి, హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్ సేవలను బలోపేతం చేయాలని సూచించారు. హెచ్ఐవీ పాజిటివ్గా నిర్ధారణ అయిన వారికి సకాలంలో యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, రికార్డులను ఖచ్చితంగా నిర్వహిస్తూ నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. సేవల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దుకోవాలని, జిల్లావ్యాప్తంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, చికిత్స, సంరక్షణ, సహాయక సేవలను మరింత మెరుగుపరిచేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఆర్టీ కేంద్రాలు, ఐసీటీసీలు, డీఎస్ఆర్సీలు, టీఐ స్వచ్ఛంద సంస్థలు, సీహెచ్ఎస్సీ-విహాన్ 2.0, వైఆర్జీ లింక్ వర్కర్ పథకాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి**



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం కొత్తగూడెం టౌన్లోని రామవరం ప్రాంతంలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన ఆమె, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇటీవల సైనస్ శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు పూర్ణను ఆమె పరామర్శించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆయన తండ్రి బానోత్ సాంగు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పార్టీ నాయకుడు ఖాజాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కాపు సీతాలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కష్టసమయాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తోగరు రాజశేఖర్, ఖాజా భక్ష్, షరీఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండ బోడులో రీసర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 14: మండలంలోని నల్లబండబోడు రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బంది చేస్తున్న సర్వే తీరును, వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1,426 ఎకరాల భూమి ఉండగా,సుమారు 12.50 కిలోమీటర్ల మేర రీసర్వే ప్రక్రియ కొనసాగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని సర్వే సిబ్బందికి జెసి సూచించారు. భూ సరిహద్దుల విషయంలో ఎలాంటి సందేహాలు, వివాదాలకు అవకాశం లేకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అవసరమైన సాంకేతిక పద్ధతులను వినియోగించి పొరపాట్లకు తావులేకుండా రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల విషయంలో ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని సూచించారు. రీసర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులు మరింత స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో రైతులకు యాజమాన్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సింధు, జిపిఓ అనసూర్య, సర్వేయర్లు, రైతులు ఉన్నారు.

# రుద్రంపూర్లో వైభవంగా స్వర్ణ దుర్గమ్మ నవరాత్రోత్సవాలు

**నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోనేరు సత్యనారాయణ, ఎండీ రజాక్**



రుద్రంపూర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త: చుంచుపల్లి మండలం రుద్రంపూర్లో ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ స్వర్ణ దుర్గమ్మ దేవి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గత 27 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన నిత్య అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని), కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, రుద్రంపూర్ సర్పంచ్ కేస్లీ పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించ డంతో పాటు అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత పెరుమాళ్ల కుమార్, కమిటీ సభ్యులు బడే రమేష్, కన్ని ధనరాజు, పాపారావు, నాంపల్లి రమేష్, సంకేల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.




# రాష్ట్రస్థాయి రెజ్లింగ్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 9 పతకాలు

**బాలబాలికల ప్రతిభ.. వెండి, కాంస్య పతకాలతో సత్తాచాటిన క్రీడాకారులు**



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్14 బాలబాలికల రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో పోటీపడి మొత్తం 9 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని చాటారు. బాలుర విభాగంలో సున్నిత్ జట్, అభిరామ్ వెండి పతకాలు సాధించగా, అఖిల్, నిహార్, హేమచంద్ర కాంస్య పతకాలు గెలుచుకున్నారు. బాలికల విభాగంలో ఎస్.కె. హనీఫా, ప్రసన్న, ప్రవీణ లక్ష్మీ ప్రసన్న వెండి పతకాలు సాధించగా, మానస కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో కోచ్లు ఎస్. వినయ్, వై. జంపన్న క్రీడాకారులకు శిక్షణ అందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లాల డీవైఎస్ఓలు, డీఈవోలు, పాఠశాలల క్రీడా కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు అభినందించారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఓటరు జాబితాలో మీ పేరు ఉందా?

**నేటి నుంచి రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు**



కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త: జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో పేరు లేనివారు, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు ఫారం 6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**



పాల్వంచ టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. పాత పాల్వంచ గడియకట్టలో బుధవారం మెప్మా, కరుణశ్రీ పేద ప్రాంత సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విమలాదేవిని మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ బి. సరిత, ఆర్పీ వై. అరుణకుమారి, సమాఖ్య అధ్యక్షురాలు జి. ఆదిలక్ష్మి, కార్యదర్శి షేక్ షాహీన్, కోశాధికారి ఎస్. కనకరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో వైభవంగా..

# బతుకమ్మ సంబరాలు





**సంప్రదాయాల సమ్మేళనంగా బతుకమ్మ సంబరాలు కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 14, ప్రభాత వార్త:**

ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు, ఆటలు, పూల అందాలు, సంప్రదాయ వస్త్రధారణతో పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా, ఆకర్షణీయంగా పేర్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ఆచార సంప్రదాయాలకు, ప్రకృతితో ముడిపడిన మన సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అన్నారు.

నేటి ఆధునిక విద్యా విధానంలో విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా గౌరవించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతిని భావితరాలకు అందించే గొప్ప వారధులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఐ. నరసింహారావు, ఈసీఈ విభాగాధిపతి డి. రమేష్, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి ఎన్. అనిత, ఐక్యూఏసీ ఇన్‌చార్జి ఎన్. జయమ్మ, బీసీఏ విభా గాధిపతి జి. హరికృష్ణ, సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జి ఆర్.ఎన్. ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ జి. విల్సన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఇతర అధ్యా ప కులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నైట్ డ్యూటీ డాక్టర్ డుమ్మా



**అత్యవసర సేవలు గాలిలో**

**నైట్ డ్యూటీలో వైద్యులు ఎక్కడ?**

**అత్యవసర సమయంలోనూ 'రేపు రండి' అంటూ సమాధానం**

**ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నైట్ డ్యూటీ వ్యవస్థపై ప్రశ్నలు**

**ఖమ్మం వైద్య విభాగం (ప్రభాతవార్త )**

పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్యం అందించాల్సిన ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నైట్ డ్యూటీ వైద్యుల అందుబాటుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు వెంటనే వైద్య సేవలు అందాల్సి ఉండగా, రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మంగళవారం తెల్లవారుజామున ఒక సమాజ సేవకుడు ఒక బాధితుడిని చికిత్స కోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే ఆ సమయంలో డ్యూటీ వైద్యులు అందుబాటులో లేరని, "డాక్టర్లు లేరు.. రేపు రండి" అంటూ సమాధానం ఇచ్చినట్లు బాధితుడి వెంట వచ్చిన వ్యక్తి ఆరోపించినట్లు పక్క సమాచారం.

అత్యవసర చికిత్స అవసరమైన సమయంలో రోగిని రేపటి వరకు వేచి ఉండాలని చెప్పడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అత్యవసర విభాగంలో పర్యవేక్షణ ఏది?**

రాత్రి సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన వైద్య సేవలను వెంటనే అందించాల్సిన బాధ్యత డ్యూటీ వైద్యులపై ఉంటుంది. ముఖ్యంగా తెల్లవారుజామున వచ్చే అత్యవసర కేసుల్లో ఆలస్యం జరిగితే రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నైట్ డ్యూటీ వ్యవస్థపై ఆసుపత్రి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**బాధ్యత ఎవరిది?**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చులు భరించలేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయిస్తారు. అలాంటి ఆసుపత్రిలో రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో లేకపోతే అత్యవసర రోగుల పరిస్థితి ఏమిటన్నది ఆలోచించాల్సిన అంశం.

మంగళవారం తెల్లవారుజామున జరిగినట్లు చెబుతున్న ఈ ఘటనపై ఆసుపత్రి అధికారులు విచారణ చేపట్టి, వాస్తవ పరిస్థితిని వెల్లడించడంతో పాటు నైట్ డ్యూటీలో వైద్యుల హాజరు, అత్యవసర సేవల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**"అత్యవసర సమయంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం."**

**– ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉంటారు. డ్యూటీలో ఉన్న వైద్యులు రోగులకు సేవలు అందించకుండా నిర్లక్ష్యం చేసినట్లు మా దృష్టికి వస్తే, దానిపై విచారణ జరిపి బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

ఇటీవల కొంతమంది ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే బాధితులను గమనించి, వారిని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్న ఘటనలు మా దృష్టికి వస్తున్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఏదైనా సమస్య ఎదురైతే, అది ఏ సమయంలో జరిగినా మా దృష్టికి తీసుకురావాలి. సమాచారం అందిన వెంటనే ఆసుపత్రికి వచ్చి సమస్యను పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

# బతికుండగానే 'మరణించినట్లు' పత్రాలు!

**85 ఏళ్ల వృద్ధుడి భూమిపై కన్ను..**

**కౌలుకు ఇచ్చిన రెండెకరాలకు ఎసరు?**

**తండ్రి భూమిని వెంచర్‌గా మార్చి ప్లాట్ల విక్రయాలు చేసినట్లు ఆరోపణలు**

**తనకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్న వృద్ధుడు..**



**కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

కన్నతండ్రి బతికే ఉన్నాడు.. కానీ పత్రాల్లో మాత్రం మరణించినట్లు చూపించారు! వారసత్వంగా వచ్చిన భూమిని కాపాడుకోవాల్సిన వృద్ధుడికే తన ఆస్తిపై హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి! 85 ఏళ్ల వయసులో విశ్రాంతిగా గడపాల్సిన వ్యక్తి, తన భూమిని కాపాడుకునేందుకు అధికారులను వేడుకోవాల్సి వస్తోంది. తనకు తెలియకుండానే భూమి లావాదేవీలు జరిగాయని, తన ప్రమేయం లేకుండా ఒప్పంద పత్రాలు సృష్టించి భూమిని ప్లాట్లుగా విక్రయించారని లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామానికి చెందిన బుర్ర నాగస్వామి ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**కౌలుకు ఇచ్చిన భూమి.. తిరిగి దక్కని వైనం!**

నాగస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఆయనకు వారసత్వంగా సర్వే నంబర్ 264/1/291లో రెండెకరాల భూమి ఉంది. ఈ భూమిని కొత్తగూడెం పట్టణం మేదరబస్తీకి చెందిన వాంకుడోత్ హరిసింగ్‌కు ఒప్పందం ప్రకారం కౌలుకు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కౌలు గడువు ముగిసిన అనంతరం భూమిని తిరిగి అప్పగించాల్సి ఉండగా, తనకు తెలియకుండానే భూమికి సంబంధించిన లావాదేవీలు జరిగినట్లు ఆరోపించారు. తన అనుమతి లేకుండా భూమిని తిరిగి అప్పగించినట్లు, తన రెండో కుమారుడు బుర్రా రామారావు దానిని స్వీకరించినట్లు పేర్కొంటూ ఒప్పంద పత్రాలు రూపొందించారని నాగస్వామి ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో తన కుమారుడు రామారావు, కౌలుదారుడు హరిసింగ్ పాత్ర ఉందని ఆయన పేర్కొంటున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.

ఈ వ్యవహారంలో తనను మరణించిన వ్యక్తిగా పేర్కొంటూ పత్రాలు రూపొందించారన్నది నాగస్వామి ప్రధాన ఆరోపణ. తాను జీవించి ఉండగానే తన పేరుకు ముందు 'లేట్' అనే పదాన్ని ఉపయోగించి ఒప్పంద పత్రాలు సృష్టించారని ఆయన వాపోతున్నారు. అసలు యజమాని బతికే ఉన్నప్పుడు ఆయనకు తెలియకుండా ఇలాంటి పత్రాలు ఎలా రూపొందించారని ప్రశ్నిస్తున్నారు. ఈ పత్రాలు ఎప్పుడు, ఎక్కడ రూపొందించారు? వాటిపై ఎవరి సంతకాలు ఉన్నాయి? వాటి ఆధారంగా భూమికి సంబంధించి ఏవైనా హక్కుల బదిలీలు జరిగాయా? అనే అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయి. సంబంధిత పత్రాలను పరిశీలించి, వాటి వాస్తవికతను నిర్ధారించినప్పుడే ఈ వ్యవహారంలోని నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. తన రెండో కుమారుడు రామారావు తన భూమిని వెంచర్‌గా మార్చి ప్లాట్లుగా విభజించి విక్రయించినట్లు నాగస్వామి ఆరోపిస్తున్నారు. తనకు తెలియకుండా జరిగినట్లు చెబుతున్న ఈ విక్రయాలతో భవిష్యత్తులో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిని కొనుగోలు చేసినవారు ముందుగా దాని అసలు యాజమాన్య హక్కులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తనకు సంబంధం లేకుండా జరిగినట్లు చెబుతున్న లావాదేవీలకు తనను బాధ్యుడిగా పరిగణించవద్దని కోరుతున్నారు. భూమికి సంబంధించిన అసలు పత్రాలు, కౌలు ఒప్పందం, వివాదాస్పద పత్రాలు, రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలిస్తే ఈ వ్యవహారంలో వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. అవసరమైతే రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి భూమి హక్కులపై స్పష్టత ఇవ్వాలని నాగస్వామి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎవరి మాటా వినడు ఈ సీతయ్య

**ప్రతిపక్షమైన ప్రభుత్వపక్షమైన అందరికి చట్టం ఒకటే**

**చట్టం ధర్మం న్యాయం ముందు అందరి సమానం**

**వేసుకున్న డ్రెస్ కి చేసే వృత్తికి కళంకితం తేని ఖాకి వీరుడు**

**ఏడుకొండల వెంకన్న పేరుకు తగినట్టుగా ఉద్యోగ ధర్మం**



**ఇల్లందు అక్టోబర్ 14 , ప్రభాత వార్త:**

ఏడుకొండల వెంకన్న తిరుపతి తిరుమలేశుడు భక్తులను ఏ విధంగా అయితే సమాన దృష్టితో చూస్తాడు ఆ పేరును పెట్టుకొని పేరుకు తగినట్టుగా స్వపక్షం విపక్షం ప్రతిపక్షం అధికారపక్షం ధనవంతుడు బీదవాడు అనే తారతమ్యం లేకుండా చట్టం ధర్మం న్యాయం అందరికీ సమానమే అంటూ వేసుకున్న డ్రెస్సుకి చేస్తున్న వృత్తికి న్యాయం చేస్తు ఆ తిరుమల వెంకటేశ్వరుడి పేరుని సార్ధకత చేస్తున్న ఖాకి వీరుడు....

**ఎవరి మాట వినడు ఈ సీతయ్య...**

సాధారణంగా ఉద్యోగులు అంత పాలక ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తూ వారి సిఫారసు చేసే పనులను న్యాయాన్ని చూడకుండా కళ్ళు మూసుకొని విధులు నిర్వహిస్తుంటారు కొందరు. దీనికి పూర్తిగా భిన్నంగా ఇక్కడ పనిచేస్తున్న కాకి ఉద్యోగి వేసుకున్న డ్రెస్ విలువ తగ్గకుండా చేస్తున్న పనికి న్యాయం ధర్మం చేస్తూ అధికారపక్ష నేతలు సిఫారసు చేసిన ఎవరి వైపు ధర్మం ఉంటే వారి వైపు న్యాయం చేస్తూ ప్రజల మనలను పొందుతున్న ఈ అధికారి పని తీరు ప్రశంసనీయం. అవినీతిపరులకు సంఘ,చట్ట వ్యతిరేక శక్తులకు ప్రోత్సహిస్తున్న వారిని ఉక్కు పాదంతో అణిచివేస్తు అందరికి నాలుగో సింహం. సుదీర్ఘ అనుభవం అన్ని వర్గాలు అన్ని రకాల సమస్యల పైన పూర్తిస్థాయిగా అవగాహన ఉన్న ఈ ఖాకి అరాచక శక్తులతో అణిచివేయటంలో సిద్ధహస్తులు.

**ప్రతిపక్షమైన అధికాపక్షమైన అందరికీ చట్టం ఒక్కటే ...**

పాలక ప్రభుత్వం మీద ఉన్న ప్రభుత్వ ఉద్యోగి ప్రజల కోసమే పని చేయాలని నిబద్ధత కలిగిన వ్యక్తి. తన వద్దకు వచ్చి వారు ప్రతిపక్ష నికి చెందినవార అధికార పక్షానికి చెందినవారా అనేది చూడకుండా సమస్యలు తగ్గ న్యాయం చేయటం ధర్మం ఎటువైపు ఉంటే వారి పక్షాన నిలవడం ఈ ఖాకికి మొదట నుండి ఉన్న నడవడిక. ఇక్కడ కాకపోతే ఎక్కడైనా ప్రభుత్వ ఉద్యోగి గాని విధులు నిర్వహించే ధైర్యం సాహసం కలిగిన అధికారి ఈయన

**వేసుకున్న డ్రెస్ కి చేసే వృత్తికి కళంకితంతేని ఖాకి వీరుడు....**

తాను వేసుకున్న డ్రెస్ కి చేసి వృత్తికి కళంకితం తేని ఖాకి వీరుడు ఈ అధికారి. వేసుకున్న డ్రెస్ విలువ తెలిసిన రాజ్యాంగం కల్పించిన రక్షణ బాధ్యతలను పరిరక్షిస్తూ ప్రజా సంక్షేమం శాంతిభద్రతలే లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ ఒంటిపై ఉన్న కాకి డ్రెస్ కి అవినీతి మరొక అంటకుండా చేసే వృత్తి పట్ల నిబద్ధత నిజాయితీ నిష్పక్షపాతం ఆది నుంచి నేటి వరకు విధులు నిర్వహించటం కాకి వృత్తిలో కత్తి మీద స్వాములు లాంటివి. అయినప్పటికీ ప్రాంతం ఏదైనా పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకొని విధులు నిర్వహిస్తున్న ఖాకి భవిష్యత్ ఖాకి ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు.

## అర్హులైన ప్రతి గిరిజనుడికి..

# సంక్షేమ ఫలాలు



**పీవీటీజీ కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అధికారులకు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం. సంతోష్ సూచన**

**భద్రాచలం, అక్టోబర్ 14(ప్రభాతవార్త):**

ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ఫలాలు ప్రత్యేకించి అత్యంత వెనుకబడిన గిరిజన తెగల (పీవీటీజీ) కుటుంబాలతో పాటు అర్హులైన ప్రతి గిరిజనుడికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏల వారీగా సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు. మారుమూల గిరిజన గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు.

గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, గృహ నిర్మాణం, జీవనోపాధి అభివృద్ధి వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పథకాల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పీవీటీజీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

డైరెక్టర్ సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డీడీ గిరిజన సంక్షేమ అధికారి చందన, పీవీటీజీ అధికారి గన్యా, ఈఈ గిరిజన సంక్షేమ శాఖ మధుకర్, డీఎం జీసీసీ రామానందం, డివిజన్ మేనేజర్ సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 4వ రోజు

# శరన్నవరాత్రి ఉత్సవాలు



**శ్రీ చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

**పాల్వంచ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజు గురువారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఋత్వికులు, దేవస్థాన అర్చకులు ప్రాతఃకాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్ఠానాలు, వేదపారాయణం, నవగ్రహ జపాలు, శ్రీ సూక్త, మన్యుసూక్త పారాయణాలు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి (అశ్వద్ధ నారాయణ) కళ్యాణోత్సవం, శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గణపతి స్వామివారికి పంచామృతాభిషేకం, కార్యసిద్ధి గణపతి పూజలను వైదికంగా నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి చండీహోమం, లక్షకుంకుమార్చన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం అనంతరం పాల్వంచకు చెందిన కిన్నెర కళాసమితి ఆధ్వర్యంలో వి.కొండల రావు బృందం భక్తిగీతాలతో భక్తులను అలరించింది. దేవస్థాన నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 15న ఉదయం 10 గంటలకు సువర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదో రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని పేర్కొంటూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ సంబరాల సందడి!

**ఆటపాటలతో అలరించిన మహిళా ఉద్యోగులు..**

**ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు**



**కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. జీఎం (పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్, సెక్యూరిటీ కే. అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మాలతి సూర్యనారాయణ, కే. విజయలక్ష్మి మ్మ వెంకటేశ్వర్లు, ఎం. పద్మ తిరుమలరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమయ్యే సంప్రదాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉద్యోగులంతా ఒకచోట చేరి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పోటీలో భాగంగా ఉత్తమంగా అలంకరించిన బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు ఇతర మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ఎస్. పీతాంబరరావు, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ కే. కమలాకరరావు, జీఎంలు జి.వి. కిరణ్‌కుమార్, ఏజేఎం మురళీధరరావు, అధికారులు, ఉద్యోగులు, భద్రతా సిబ్బంది, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో ఆనందంగా ప్రజలు:ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన

బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ఎస్టీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసి మాట్లాడారు. పినపాక నియోజకవర్గానికి తొలి విడతగా మొత్తం 4,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీలో రూ.65 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో మొదటి విడత కింద మంజూరైన 289 ఇందిరమ్మ ఇళ్లలో 229 ఇళ్ల



నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని, 34 ఇళ్లకు ఇప్పటికే గృహప్రవేశాలు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే, మొదటి విడతలోనే ఎస్టీ కోటా కింద అదనంగా మరో 48 ఇళ్లను మంజూరు చేసి, వారికి పట్టాలు అందించినట్లు తెలిపారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల్లో



ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ, ప్రజాప్రతినిధులు, వివిధ మండల, టౌన్, మైనారిటీ, మహిళా విభాగాల అధ్యక్షులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 18వ తేదీన సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల ఏర్పాట్లను ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జీఎం మాట్లాడు తూ ఈ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, స్టేడియం నుంచి బతుకమ్మ నిమజ్జనం చేసే నీటి కొలను వరకు రహదారి సౌకర్యం, తగినంత విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాల్లో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, డీజీఎం (సివిల్) జి. శివప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి శ్రీ జి. నాగేశ్వరరావు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యామ్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు కె. శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, ఎస్ఈ (ఈ ఎం) శోభన్ బాబు, డిప్యూటీ ఎస్ఈ (సివిల్ రాజేంద్ర ప్రసాద్, సివిల్ సూపర్వైజర్ ఏ. సత్యనారాయణ, ఫిట్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి గర్జనకు కదలిన గులాబీ దళం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

గోదావరిఖనిలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జనకు మణుగూరు ఏరియా నుంచి గులాబీ శ్రేణులు, కార్మికులు భారీగా తరలివెళ్లారు. ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు నాయకత్వంలో బయలుదేరిన బస్సుకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులకు దక్కాల్సిన వాస్తవ



లాభాల వాటాను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే రేగా తీవ్ర విమర్శలు

## మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**మణుగూరు, ప్రభాత వార్త, అక్టోబర్ 14:**

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతా రావు మండిపడ్డారు. మణుగూరులో ఇసుక లారీలు, బొగ్గు రవాణా కారణంగా దెబ్బతిన్న రోడ్లతో ప్రజల ప్రాణాలు గాలికెగురుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన బుధవారం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దుమ్ము, ధూళి నుండి మణుగూరును కాపాడాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర విమర్శలతోఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై మండిపడ్డారు. ఎన్నిసార్లు నా పామాయిల్ తోట మీద కంప్లైంట్ చేస్తావు? నీకు అశ్వాపురం మండలం తుమ్మలచెరువులో ఉన్న 50 ఎకరాల సంగతేంటి? అందులో ఫారెస్ట్, ప్రభుత్వ భూమి ఉందన్నారు. దమ్ముంటే నా ఆస్తులు, నీ ఆస్తులపై జిల్లా కలెక్టర్ సమక్షంలో నిజాయితీగా తేల్చుకుందాం రా ! అని సవాల్ విసిరారు. బూర్గంపాడ్ మండలం



మొరంపల్లి బంజరలో, దుమ్ముగూడెం, హైదరాబాద్‌లోని భూములపై మీడియా ముందు కూర్చుని చర్చిద్దామని, వారసత్వంగా తనకు, ఆయనకు ఎంత ఆస్తులున్నాయో తేల్చుకుందామని రేగా ఫైర్ అయ్యారు. తన 10 ఎకరాలపైనే ఆయన కన్ను పడిందని, అధికారులను పంపి తనను ఏమీ చేయలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి : మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్)ఎస్. రమేష్



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

సింగరేణి సంస్థలోని ప్రతి విభాగాలు ఉద్యోగుల సంక్షేమం, క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలో పర్సనల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కారుణ్య నియామక కేసులు, క్రమశిక్షణా చర్యలు, కాంట్రాక్టు కార్మికుల కార్పొరేట్ ఖాతాల ప్రారంభం, కార్మిక చట్టాల అమలు తదితర అంశాలను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. మెడికల్ బుక్స్ డిజిటలైజేషన్, ఆర్టీఐ దరఖాస్తులు, ప్రమోషన్ల పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో పర్సనల్ విభాగాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ముఖ్యం

## మణుగూరులో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

మణుగూరులో సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని జూనియర్ కళాశాల నుంచి రైల్వే గేట్ వరకు రూ.1.75 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే ముఖ్యమన్నారు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ప్రధాన రహదారులపై



సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా రాత్రివేళల్లో రాకపోకలు సాగించే ప్రజలకు మెరుగైన వెలుతురు లభించడంతో పాటు భద్రత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పినపాక నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి,

## లాభాల వాటా పెంపుకై పునరాలోచన చేయాలి..

**ఇల్లందు అర్బన్,అక్టోబర్ 14, ప్రభాతవార్త**

:సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, లాభాల వాటా పెంపుకై పునరాలోచన చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణిలోని వివిధ కాంట్రాక్టు కార్మికుల అడ్డాలలో జరిగిన మీటింగ్లలో పాల్గొని మాట్లాడారు. అనంతరం జిఎం వీసం కృష్ణకి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికుల రెక్కల కష్టంతో వచ్చిన లాభాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫుట్బాల్, క్రీడలకు జాబ్ మేళాలకు డివైడర్లకు వీధిలైట్లకు ఖర్చు పెట్టిందన్నారు. ఈ కార్మికులతో



వచ్చిన లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులను కేవలం 5,500 ఇచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.2023లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం నెల రోజులలో వేతనాలు పెంచుతామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో అగ్రిమెంట్ చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా వేతనాలు పెంచకపోవడం సరైనది కాదన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచలేదని మేము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీనిచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా




పెట్టిందన్నారు. వారి హామీని నమ్మి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేల గెలుపులో ఈ కార్మికులు భాగస్వామ్యం అయ్యారని అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో 10 శాతం వాటర్ కేటాయించాలని డిమాండ్ చేశారు ఈనెల 16న హెడ్ ఆఫీస్ ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని తెలిపారూ, ఈ సమావేశంలో మండల పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు భానో త్ రామ్సింగ్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ఇల్లందు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం (14.10.2026) బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి. కృష్ణయ్య, గౌరవ అతిథిగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ



మహిళలు వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడటం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో బతుకమ్మను పూజించి, చివరి రోజున నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. బతుకమ్మ పాటల్లో మహిళల జీవన విధానం, కష్టసుఖాలు, ప్రేమాభిమానాలు, బంధుత్వాలు,



భక్తి భావాలు ప్రతిబింబిస్తాయని వివరించారు. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగకు రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మరింత ప్రాచుర్యం లభించిందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, మహిళల సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఐడీఓసీలో అట్ల బతుకమ్మ సంబరాలు

**కొత్తగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఐదో రోజు అట్ల బతుకమ్మను పురస్కరించుకుని వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, కోఆపరేటివ్ శాఖలు,





పీఏసీఎస్, బ్యాంకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. దీంతో ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,



మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని పొలాలకు మళ్లిస్తున్నారా..?

## గ్రామస్థుల ఆందోళన

### ట్యాంక్ ఆపరేటర్‌పై పలు ఆరోపణలు -

### అధికారుల విచారణ కోరుతున్న గ్రామ ప్రజలు

**పాల్వంచ,అక్టోబర్ 14,ప్రభాత వార్త:**

పాల్వంచ మండల పరిధిలోని ఓ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయాల్సిన తాగునీటిని వ్యవసాయ అవసరాలకు మళ్లిస్తున్నారంటూ గ్రామస్థులు తీవ్ర



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ లో గత పాలకవర్గం హయాంలో మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మించగా, అప్పటి నుంచి ట్యాంక్ ఆపరేటర్‌కు గ్రామపంచాయతీ నిధుల నుంచి నెలకు సుమారు రూ.4 వేల వేతనం చెల్లిస్తున్నట్లు సమాచారం.అయితే ఆపరేటర్ తన విధులను సక్రమంగా నిర్వహించకుండా తాగునీటిని పొలాలకు మళ్లిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని వారు వాపోతున్నారు.అంతేకాకుండా,ట్యాంక్ ఆపరేటర్‌కు అంగవైకల్య పింఛన్ మంజూరు చేయడంలో కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారం ఉన్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో ఆయన పేరిట ట్రాక్టర్ కూడా ఉన్నట్లు సమాచారం ఉందని పేర్కొంటున్నారు.




# బుచ్చ అక్కకు గుమ్మడి నర్సయ్య నివాళులు



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం చల్లసముద్రం ప్రాంతానికి చెందిన సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకురాలు, మాజీ ఎంపీటీసీ కొట్టెం బుచ్చక్క వృద్ధాప్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆమె మరణవార్త తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య బుధవారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి బుచ్చక్క పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి బుచ్చక్క చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రజా ఉద్యమాల్లో ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె మరణం విప్లవ పార్టీలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బుచ్చక్కకు నివాళులర్పించిన వారిలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, టీయూసీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, సహాయ కార్యదర్శి రామ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

# ఆదివాసి హక్కుల పోరాట రాష్ట్ర జాతీయ కమిటీ ఎన్నిక.



**..ఇల్లందు అర్బన్ , అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఆదివాసి పోరాటహక్కుల రాష్ట్ర జాతీయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, ప్రొఫెసర్ ఈసం సారయ్య దొర , ప్రొఫెసర్ గట్టి ఎల్లయ్య పాల్గొనడం జరిగింది, వారి పర్యవేక్షణలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈసం నరసింహారావు రాష్ట్ర అధ్యక్షులు,పెందుర్ జలపతి, జారే కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆగబోయిన రవి.జార్కే పాండురం గరాష్ట్ర ప్రధాన కార్యదర్శి., బుచ్చి రాములు రాష్ట్ర కార్యదర్సు లుగా ఎన్ని కైనారు.జాతీయ కమిటీ జాతీయ అధ్యక్షులుగా గోగ్గల కోటయ్య. మెస్రం మోతిరామ్ జాతీయ ప్రధాన కార్యదర్శి. ఈ కమిటీ తీర్మానము లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి. షెడ్యూల్ ప్రాంతంలో 29 శాఖలలో ఉద్యోగాలన్నీ ఆదివాసులతో భర్తీ చేయాలి. జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్త చట్టం తీసుకురావాలి. ప్రత్యేక ఐటిడిల ద్వారానే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు భర్తీ చేయాలి.1/70 పేసా చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. పోడు భూములకు అటవీ హక్కుల చట్టం పట్టాలు కాకుండా రెవెన్యూ ద్వారా పూర్తి హక్కులతో పట్టాలు ఇవ్వాలి. 1/70 తీసివేయాలని గిరిజనేతరులు కోర్టులో వేసిన గిరిజనేతరులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలని కాపాడుతు విద్య ఉద్యోగం ఆదివాసి ప్రాంతాల నిరంతర సమస్యలపై ఆదివాసి ప్రాంతాల రక్షణకై నిరంతరం పోరాటం చేయాలని ఈ కమిటీ తీర్మాచేసింది.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. తహసీల్దార్ కార్యాలయంలో ఆటపాటల సందడి!

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన బతుకమ్మ వేడుకలుపూల పండుగలో పరవశించిన మహిళలు.. జానపద గేయాలతో మార్మోగిన కార్యాలయ ప్రాంగణం**





**దమ్మపేట,రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :**

తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ దమ్మపేట తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం ఆటపాటలతో సందడిగా మారింది. విజయదశమి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని 31 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, అధికారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.' అంటూ ఆలపించిన జానపద గేయాలు కార్యాలయ ప్రాంగణాన్ని మార్మోగించాయి.ప్రకృతితో ముడిపడిన పూల పండుతెలంగాణ పల్లె జీవన విధానంలో బతుకమ్మకు విశిష్టమైన స్థానం ఉంది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, స్త్రీశక్తిని గౌరవిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన సంస్క ృతికి అద్దం పడుతుంది. వర్షాకాలం ముగిసి ప్రకృతి పచ్చదనంతో కళకళలాడే సమయంలో విరబూసే స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం ఈ పండుగలో ప్రధాన విశేషం. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, వాటి చుట్టూ చేరి మహిళలు వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడటం తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయం.బతుకమ్మలో ఉపయోగించే పూలు ప్రకృతి అందాలను మాత్రమే కాకుండా, పల్లెలకు ఉన్న పర్యావరణ సంబంధాన్ని కూడా గుర్తుచేస్తాయి. ప్రకృతిలో లభించే పూలకు ప్రాధాన్యమివ్వడం, వాటిని సమష్టిగా సేకరించి అందమైన బతుకమ్మలుగా తీర్చిదిద్దడం గ్రామీణ మహిళల సృజనాత్మకథకు నిదర్శనం.మహిళల ఐక్యతకు ప్రత్యేకత బతుకమ్మ..బతుకమ్మ పండగ మహిళల ఐక్యతకు, సామూహిక ఆనందానికి ప్రతీక గా నిలుస్తుంది. కులమతాలు, హోదాలు, వృత్తుల అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొనడం ఈ పండగ ప్రత్యేకత.తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటే పండుగ..తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరానికి ప్రతీక గా గౌరవం పొందింది. మన పూర్వీకుల నుండి తరతరాలుగా వస్తున్న , జానపద,సాంస్క ృతిక సాంప్రదాయాన్ని రేపటి తరానికి అందించాలని డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతి, డిప్యూటీ తాసిల్దార్ బద్రు నాయక్, సిడిపిఓ హేమసత్య, సర్పంచులు, బి ఎల్ వోలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## నియోజకవర్గంలోని చెరువులను కాపాడాలి



**దమ్మపేట రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :**

అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిర్లక్ష్యానికి గురవుతున్న చెరువులను వెంటనే అభివృద్ధి చేసి, వాటిని పరిరక్షించాలని బీజేపీ నియోజకవర్గ నాయకుడు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. చెరువులు ఆక్రమణలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం, గొర్రెపుడెక్కతో నిండిపోయి మురుగుగుంటలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెరువులను శుభ్రం చేయడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జలవనరులను కాపాడితేనే ప్రజలకు, పశుపక్షియాదులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టిపుల్లా శ్రీనివాసరావు, బీజేపీ దమ్మపేట మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, దార నాగేశ్వరరావు, ఉడతనేని విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాచండీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**దమ్మపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ క్రమంలో 4వ రోజు అమ్మవారు భక్తులకు మహాచండీ దేవి అలంకరణలలో దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. సామహిక లలిత సహస్ర పారాయణం వైభవోపేతంగా జరిపారు. కాగా అమ్మవారిని పలువురు దర్శించుకొని పూజలు చేశారు. సా మహిక కుంకుమ పూజలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సాయంత్రం బతుకమ్మ ఆటపాటలతో సందడి నెలకొంది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మఠంపల్లి. అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

మఠంపల్లి మండల కేంద్రంలోని దుర్గా నగర్ లో వేంచేసి ఉన్న అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి ఈ సందర్భంగా అమ్మవారు బుధవారం మహా చండీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి సాయంత్రం ఆలయంలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు రంగురంగుల బతుకమ్మలతో ఆలయానికి చేరుకొని బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాలలో వందలాదిగా మహిళలు భక్తులు పాల్గొన్నారు

## శ్రీ స్వయంభు శివలింగమునకు తాకిన సూర్యకిరణములు

**మేళ్ళచెర్వు అక్టోబర్14, ప్రభాతవార్త**

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో వేంచేసి యున్న శ్రీ స్వయంభు శివలింగమునకు బుధవారం సూర్యకిరణములు చాలా సమయంపాటు తాకాయి. సూర్యదేవునికి, శివ పార్వతులకు ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, పూజా కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు గ్రాట్యుటీ జీవో విడుదల పట్ల హర్షం!

**దమ్మపేట, అక్టోబర్ 14 ప్రభాతరవ్తా:**



ఎసఆర్‌డిఎస్ విబిజిరామ్ జి ఎఫ్‌టిఇ ఉద్యోగులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ అమలుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల జీవో విడుదల కావడం పట్ల మండల ఉద్యోగి, సంఘ జిల్లా అద్యక్షులు జిడిఆర్ పట్నాయిక్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని గ్రాట్యుటీ జీవోను అమలు చేసినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రమశక్తి, ఎసఆర్‌డిఎస్ సిబ్బంది తరఫున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశా అంగన్‌వాడీలకు కనీస వేతనం, పిఆర్‌సి అమలు చేయాలి



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

ఆశ అంగన్వాడీలకు కనీస వేతనాలు నిర్ణయించి పి ఆర్ సి ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం రంగాలలో మహిళలు అనేక ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ కార్మికులుగా గుర్తించటం గాని కనీస వేతనం నిర్ణయించి అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. ధరలు రోజురోజుకు ఆకాశాన్ని తాకుతుంటే కార్మికుల వేతనాలు పెంచకుండా పని భారం పెంచి పెరుగుతున్న ధరలతో నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.30వేలు నిర్ణయించి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో స్కీం వర్కర్స్ కి కూడా అలాంటి నిర్ణయాలు చేసి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కృష్ణవేణి, ఏసు భారతి, యామిని, సీత, రంజిత్ కుమార్, పద్మ, భవాని, ప్రవీణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు వైద్యం అందించడంలో నిరక్ష్యాన్లికి తావులేకుండా చూడాలని, వైద్యులు, సిబ్బంది విధులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశించారు. ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే పీహెచ్‌సీల్లో సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.బుధవారం భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించాలని సూచించారు. మందుల కొరత లేకుండా చూడటంతోపాటు వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రోగులు వైద్యం కోసం వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా 51వ శరన్నవరాత్రి ఉత్సవాలు

**భక్తులకు శ్రీ అన్నపూర్ణ దేవిగా అమ్మవారి దర్శనం**

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వ రోజు బుధవారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు భక్తులకు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురష్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సా మహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహావాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో నిమజ్జనం చేశారు. అదే విధంగా పట్టణంతో పాటు మండలంలోని పలు చోట్ల శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు విశేషంగా బతుకమ్మలను తయారు చేసి ఆడిపాడుతున్నారు.

# ప్రజల హక్కులను కాలరాస్తోన్న కేంద్ర ప్రభుత్వం

**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న**

పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం పెనుబల్లి సిపిఎం కార్యాలయం లో నల్లమల అరుణ ప్రతాప్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశంలో నున్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ సమస్యలను ప్రశ్నించే హక్కు, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కు, శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రజాస్వామిక శక్తులు, కార్మికులు, రైతులు,




విద్యార్థులు, యువజనుల ఆందోళనలను అణచివేస్తుందని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ ప్రజాస్వామ్య నిరసనలకు చారిత్రక వేదికగా నిలిచిందని, ప్రజల సమస్యలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకురావడంలో ఇటువంటి ఉద్యమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. శాంతియుత నిరసనలకు ప్రజాస్వామ్యంలో తగిన అవకాశం కల్పించాలని, ప్రజల గొంతుకను అణచివేయకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాది నేని రమేష్, మాచర్ల భారతి, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం, చిట్టి మొదల కృష్ణయ్య, మిట్టపల్లి నాగమణి, కంద సత్యం, తడికమళ్ల చిరంజీవి, భూక్యా ప్రసాద్, అప్పారావు, రామచంద్ర, చలమాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బహుజన ఉద్యమాలకు దిక్సూచి నేదునూరి.

**.... జన్మదిన వేడుకల్లో**

**పలువురు సంఘ నేతలు....**

సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త

తెలంగాణ ఎకనామిక్ ఫోరం ,తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం, తెలంగాణ వికాస వేదిక సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ కుమ్మర సంఘం 880/ 2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య 71 వ జన్మదిన వేడుకలు హైదరాబాదు లోని సంఘకార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా తెలంగాణ కుమ్మర సంఘం880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఖితెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ ట్రస్టు ఉపాధ్యక్షులు కొల్లూరి అనిల్కుమార్ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మట్టి నమ్ముకొని జీవించే కుమ్మర కులంలో



పుట్టిన నేదునూరి కనకయ్య గారు నిజమైన మట్టిలో మాణిక్యం లాంటి వారని కొనియాడారు. తెలంగాణ కుమ్మర సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కాకులారం శంకర్ మాట్లాడుతూనేదునూరి కనుకయ్య తన రచనల ద్వారా బీసీ బహుజన మహిళ రిజర్వేషన్స్ చట్టసభలో బీసీలకు రాజ్యాధికార ఉద్యమాలకు దిశా నిర్దేశం చేస్తూ సామాజిక మార్పుకు ఎంతోకృషి చేయడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర శాఖ యువజన విభాగం అధ్యక్షుడు కాకులారం కృష్ణ మాట్లాడుతూయువత నైపుణాభివృద్ధి బీసి సామాజిక వికాసం సామాజిక న్యాయం కోసం కుమ్మర కులం ఆత్మగౌరవం కోసం హక్కుల రక్షణ మహిళల హక్కుల రక్షణ సుస్థిరాభివృద్ధి పర్యావరణం నైపుణ్య అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడంలో కనకయ్య రచనలు ఒక దిక్సూచి లాగా పనిచేసి మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పడతాయని అన్నారు . ఈ వేడుకల్లో వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఎన్ ప్రభాకర్ శంకర్, కుమార్ విజయ్ రాజు, యువకులు పాల్గొని నేదునూరి కనకయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. నేదునూరి కనకయ్య 71 వ జన్మదినం సందర్భంగా నేదునూరి కనకయ్యని ఆ సంఘ నేతలు పలువురు శాలువ జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.

# కార్మికుల వాటాపై కాంగ్రెస్ సర్కారు ఏకపక్ష నిర్ణయం...

**రూ.2,600 కోట్లకు పైగా లాభాలంటూ ప్రకటించింది మాత్రం రూ.1,754 కోట్లే.**

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్**

సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త రసింగరేణి కార్మికుల కష్టార్జితంతో సంస్థ లాభాలు ఆర్జిస్తుంటే, ఆ లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ బుధవారం తీవ్రంగా విమర్శించారు.కార్మికులకు ఎంత లాభాల వాటా ఇవ్వాలనే నిర్ణయం తీసుకునే ముందు గుర్తింపు సంఘంతో చర్చించాల్సి ఉండగా, కనీసం సంప్రదించకుండా లాభాల వాటాను ప్రకటించడం కార్మికుల అభిప్రాయాలను విస్మరించడమేనని మండిపడ్డారు.లాభాల వాటా అంశంపై ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రులతో చర్చించాలని పట్టుబట్టినా ప్రభుత్వం పట్టించుకోలేదని సుధాకర్ఆరోపించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.2,600 కోట్లకు పైగా లాభాలు ఆర్జించినట్లు సమాచారం ఉందని, ప్రభుత్వం మాత్రం రూ.1,754 కోట్ల లాభాలనే ప్రకటించిందని సుధాకర్ పేర్కొన్నారు.ఈ రెండు అంకెల మధ్య ఉన్న వ్యత్యాసంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ఏడాది ప్రకటించిన 34 శాతం లాభాల వాటానే ఈ ఏడాది కూడా కొనసాగించడం, ఒక్క శాతం కూడా పెంచకపోవడం కార్మికులకు నిరాశకలిగించిందన్నారు. లాభాల వాటా నిర్ణయంలో కార్మికుల ప్రయోజనాలే ప్రాధాన్యంగా ఉండాలని స్పష్టం చేశారు.మరోవైపు కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలందరినీ పిలిచి కొత్తగూడెం, ఆ ని ఎా బా ద్



ఎమ్మెల్యేలనుఆహ్వానించక పోవడంవెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు.సింగరేణి కార్మికుల సమస్యలు, సంస్థ ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన సమావేశాల్లో ప్రాంతీయ ప్రజాప్రతినిధులందరికీ సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే వాస్తవ లాభాల వివరాలను వెల్లడించి, గుర్తింపు సంఘంతో చర్చించి కార్మికులకు న్యాయమైన లాభాల వాటా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఖాదర్ సతీమణికి సంతాపం తెలిపిన ప్రముఖులు

సత్తుపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ షేక్ ఖాదర్ బాబా సతీమణి ఉషారాణి ఇటీవల మృతి చెందగా బుధవారం దశదిన కర్మలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖులు విరహతలి, కే రామనారాయణ, ఏనుగు, వెంకటేశ్వరరావు, స్థానిక జర్నలిస్టులు పలువురు హాజరై ఉషారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉషారాణి మృతి పట్ల భర్త ఖాదర్ బాబాను, కుమారుడు రాహుల్ మున్నిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉషారాణి మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని కుటుంబ సభ్యులను విరహతలి, రామనారాయణ, ఏనుగు వెంకటేశ్వరావు, లు సానుభూతి పలికి ఓదార్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు పలువురు హాజరైనారు.




## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



కల్లూరు,అక్టోబర్ 14, ప్రభాతవార్త

కల్లూరు మండలంలోని రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త ఫణి శ్రీ, మండల వ్యవసాయ అధికారి, కల్లూరు పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త ఫణి శ్రీ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రసాయన ఎరువుల మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం, జీవ ఎరువుల వినియోగం, జీవామృతం, ఘన జీవామృతం తయారీ మరియు వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. మండల వ్యవసాయ అధికారి కల్లూరు మాట్లాడుతూ, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరణలో పెట్టాలని, పంటల్లో సమతుల్య పోషక యాజమాన్యాన్ని పాటించాలని, రసాయన ఎరువులు మరియు పురుగుమందులను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. రైతులు తమ పొలాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులను వినియోగించుకుంటూ స్థిరమైన వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందించారు.

## అంబేద్కర్ నగర్ 17వ వార్డులో సైడు కాలువలను నిర్మించండి



కల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ 17వ వార్డులో సైడు కాలువలను నిర్మించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అంబేద్కర్ నగర్ 17వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ ఛైర్మన్ కమిషనర్ పాలకవర్గాన్ని కోరుతున్నారు. డ్రైనేజీ సక్రమంగా మురుగు నీరు పారేందుకు అనుకూలంగా మురుగునీరు రోడ్డుపై ప్రవహించే నడిచేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతున్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ కౌన్సిలర్ కనపర్తి శ్యామల ప్రజల తరపున విన్నవించుకుంటున్నట్లు తెలుపుతున్నారు. ఈ వార్డు లో గృహాల మధ్య ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం పెరిగి దోమలు, ఈగలు చనిపోయిన ఎలుకలు కళేబరాలు వేసి ఉండటం వలన దుర్వాసన వస్తుందని దీనివలన కంపు కొడుతుందని రోడ్డు పై తిరిగేందుకు అవకాశం ఉండటం లేదని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కమిషనర్ ఛైర్మన్ పాలకవర్గాన్ని కోరుతున్నారు. ఈ విషయమై కమిషనర్ ను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు

# సాంబయ్య కుటుంబానికి సీపీఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది

## సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**తల్లాడ: ప్రభాత వార్త అక్టోబర్ 13.**

మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సభ్యుడు పాలపాటి సాంబయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న సీపీఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించింది. సాంబయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, పాలపాటి



సాంబయ్య కుటుంబానికి సీపీఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఏ అవసరం వచ్చినా పార్టీ అందుబాటులో ఉంటుందని, కష్టకాలంలో వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే సీపీఎం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్, మాచర్ల భారతి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సాయిని ప్రకాష్‌రావు, అనుమాలు రమేష్, అనుమోలు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైగా పోగుల సురేష్.

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 13.**



తిరుమలయపాలెం మండల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్సై జగదీష్ కొద్దిరోజుల క్రితం గణేష్ నవరాత్రుల ఉత్సవాల విధి నిర్వహన లో ఉండి తిరిగి పోలీస్ స్టేషన్కు తిరిగి వస్తున్న సమయంలో అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో లారీ ఆక్సిడెంట్ కావడంతో అతని ప్రైవేట్ డ్రైవర్ తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ కొద్ది రోజుల క్రితం మరణించాడు ఎస్ఐ జగదీష్ కి కూడా బలమైన దెబ్బలు తగలడంతో కొద్దిరోజులపాటు సుధీర్ఘంగా సెలవు పెట్టడం జరగడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఏడుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న పోగుల సురేష్ ని తిమ్మలయపాలెం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు అప్పగించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్న కారణంగా అసాంఘిక శక్తులు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడి ఇతరులపై బెదిరింపులకు అగాయిత్యాలకు పాల్పడితే అట్టి వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని అట్టివారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలియజేశారు

## హుజూర్‌నగర్ గ్రంథాలయానికి 60 కుర్చీలు, 60 ప్యాడ్లు బహుకరణ

**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 14, ప్రభాత వార్త :**

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం మేరకు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష లు హుజూర్‌నగర్ శాఖ గ్రంధా లయం కు 60 కుర్చీలు, 60 ప్యాడ్లు బుధవారం అందజేశారు. శాఖ గ్రంథా లయానికి వచ్చే పాఠకుల కు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత సౌకర్యార్థం వీటి ని అందజేయడం జరిగిం ది. శాఖ గ్రంథాలయ చైర్మ న్ బచ్చు రామారావు మాట్లాడుతూ ఏంతో పేరు గాంచిన పాత తాలూకా గ్రంథాలయానికి కలెక్టర్ అందజేసిన కుర్చీలు, రీడింగ్ పాడ్స్ ఏంతో ఉప యోగపడతాయన్నారు. కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో లైబ్రేరియన్ కంచ ర్ల శ్రీధర్ రెడ్డి, సిబ్బంది కస్తాల మధు, రిటైర్డ్ కాంప్లె క్స్ హెచ్ ఏం బీరెల్లి శ్రీనివా స్ రెడ్డి, పాఠకులు, నిరు ద్యోగ అభ్యర్థులు తదిత రులు పాల్గొన్నారు.

## లక్కవరంలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశముఖ్ ,మండల పార్టీ అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మార్చేందుకు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసే కృషి ఎనలేనిది అన్నారు. . రానున్న రోజుల్లో లక్కవరం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సహకారంతో నిధులు మంజూరుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌని లింగస్వామి, ఉప సర్పంచ్ కస్తాల శాంతయ్య ,మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదం ,చల్లమల రాఘవయ్య పాల్గొన్నారు.

## బాక్టీరియా ఎండు ఆకు తెగుల నియంత్రణపై రైతులకు అవగాహన



**ప్రభాత వార్త అక్టోబర్ 13.**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో వరి పంటను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్త పావని, వ్యవసాయ అధికారి తాజుద్దీన్ అన్నారుగూడెం: ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ పావని వ్యవసాయ అధికారి తాజుద్దీన్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి రవి రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో బాక్టీరియా ఎండు ఆకు తెగులు లక్షణాలు, ఇతర వ్యాధుల గుర్తింపు, పురుగుల నివారణ చర్యలు మరియు వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో తెగుళ్లు, వ్యాధుల లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పురుగుల మందులు, తెగుళ్ల నివారణ మందులను అవసరమైనప్పుడు మాత్రమే, సిఫారసు చేసిన మోతాదులో ఉపయోగించాలని రైతులకు వివరించారు. అలాగే, రానున్న యాసంగి సీజన్‌లో కాలువల ద్వారా సాగునీరు అందుబాటులో ఉండకపోవచ్చని, రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉండే వరి వంటి పంటలకు బదులుగా, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన ఆరుతడి పంటలైన శనగ, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఅన్నారుగూడెం గ్రామ రైతులు పాల్గొని పంటల సాగు, తెగుళ్ల నివారణ మరియు యాసంగి పంటల ఎంపికపై వ్యవసాయ అధికారుల నుంచి సూచనలు పొందారు.

## శ్రీ మహా చండీ దేవిగా శ్రీ విజయ దుర్గ

**నేరేడుచర్ల అక్టోబర్ 12 ప్రభాతవార్త**

దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా నాలగవ రోజు బుధ వారం అమ్మవారిని త్రీ శక్తి స్వరూపిణి మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి ముగ్గురు దేవతల కలయిక అవతారమైన శ్రీ మహా చండీ దేవిగా అలంక రించారు, స్థానికశ్రీ విజయదుర్గా ఆలయంలో శ్రీ విజయ దుర్గ ను,( శీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ అన్నపూర్ణ మాతను శ్రీ మహా చండీ దేవిగా అలంకరించగా దర్శన మిచ్చారు ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాస చార్యులు, ఉగ్రదండి శివ ప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో వేద మంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా త్రికాల పూజలు, మహన్యాస పూర్వక రుద్రాభిషే కములు, జఫా అనుస్థానములు, కుంకుమార్చనలు, నివేదన, నీరాజనం మంత్రపుష్పములు, దేవి సూక్త లలిత సహస్రనామ పారాయణ ములు, శ్రీదేవి ఖడ్గమాల, అష్టోత్తర శతనామముతో కుంకుమార్చన, దర్బారు సేవ, తీర్థ ప్రసాద వినియోగములు చేశారు, శ్రీ మహా చండీ దేవి అలం కరణలో అమ్మవారిని అత్యధిక సంఖ్యలో మహిళలు దర్శించు కున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు,




## పుల్లయ్య మృతికి పలువురి నివాళి



**నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

భైరవునిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు పొలంపల్లి పుల్లయ్య (75) బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న గ్రామ సీపీఐ నాయకులు మృతుడు పుల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, ఏఐటీయూసీ ఆర్టీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపాక వెంకట్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, సహాయ కార్యదర్శులు భద్రజీ వెంకటేశ్వరరావు, బాలెబోయిన వెంకన్న, ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్, గ్రామ పెద్దలు పొలంపల్లి వెంకట్, పిచ్చయ్య, కనకబండి రామయ్య, మరికంటి రమేష్, గండు సైదులు, పెద్దపాక వెంకటి, పొలంపల్లి వీరేష్‌తో పాటు గ్రామ శాఖ సభ్యులు నివాళులు అర్పించారు.

## ఆకస్మికంగా అంబులెన్సు తనిఖీ.



**తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 14.**

తిరుమలాయపాలెం మండలం అంబులెన్స్ ను జిల్లా అధికారి ప్రణయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ ను తనిఖీ చేసి అందులో ఉన్న మెడిసిన్స్ సరిగ్గా ఉన్నాయా లేవా పెషెంట్ లకి సరిపడా వాడుతున్నారా లేదా అత్యవసర పరిస్థితులను బట్టి, వాటిని ఉపయోగించేవిధానమును, అంబులెన్సు సిబ్బందికి తెలిపారు , రోడ్ల మీద జరిగే ప్రమాదాలకు సంబంధించిన కేసులను తరలించే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి , వారిని కాపాడే విధానమును వివరించడం జరిగింది. తిరుమలాయపాలెం మండలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా మండల ప్రజలు 108 సర్వీస్ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది లింగంపల్లి కృష్ణయ్య ,మందడి అజయ్ ,ధర్మసూద్ సక్రు తదితరులు పాల్గొనటం జరిగింది.

## వి.బి.జి. రామ్ జీ నిధులతో సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలి

**మేళ్ళచెర్వు అక్టోబర్14ప్రభాతవార్త**

మండలంలోని కప్పలకుంట తండాలో బుధవారం మహిళ భవనం ప్రాంగణంలో సామూహిక మరుగు దొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలీ, ఏ.పి.ఓ. కన్నెకంటి శైలజ మాట్లాడుతూ వి.బి.జి. రామ్ జీ నిధులతో మండలంలోని అన్ని గ్రామాలలోగల మహిళా భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలలో, దేవాలయాల చర్చిల, మసీదుల, ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపాలని కోరారు. వి.బి.జి.రామ్ జీ నిధుల ద్వారా గ్రామాలను, వ్యవసాయ భూములను అభివృద్ధి చేయాలని అన్నారు.

# ప్రతి ఎకరానికీ సీతారామ జలం

**పాపకొల్లు టన్నెల్ నిర్మాణమే కీలకం !!**

**1.959 కి.మీ. సొరంగమే గేట్‌వే !!**

**భూసేకరణ ముడి ఎప్పుడు వీడేను !?**

**19ఆర్, 20ఆర్ డిస్ట్రిబ్యూటరీల పనులకు మోక్షమెప్పుడు !?**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**
సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జూలూరుపాడు మండలంలోని ప్రతి ఎకరా ఆయకట్టుకు గోదావరి జలాలు అందాలంటే పాపకొల్లు అటవీ ప్రాంతంలో నిర్మించాల్సిన ఖిటన్నెల్ఖి అత్యంత కీలకం... ప్రధాన కాలువలో గుట్టల మధ్య సుమారు 1.959 కిలోమీటర్ల సొరంగ మార్గం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఒకవైపు టన్నెల్ అలైన్‌మెంట్, మరోవైపు భూసేకరణ ప్రక్రియ.. ఇంకోవైపు ప్రధాన కాలువ నుంచి నీటిని ఆయకట్టు భూములకు చేర్చే 19ళి, 20ళి డిస్ట్రిబ్యూటరీలు, వాటి మైనర్లు, సబ్‌మైనర్లు పూర్తికావాల్సి ఉంది. ఈ కీలక లింకులన్నీ కొలిక్కి వస్తేనే సీతారామ జలాల అసలు ప్రయోజనం మండల రైతులకు అందనుంది. దీంతో "పాపకొల్లు గేట్‌వే ఎప్పుడు తెరుచుకుంటుంది !?" అన్నదే రైతుల ముందున్న ప్రధాన ప్రశ్నగా మారింది...




### గుట్టల మధ్య 1.959 కి.మీ. టన్నెల్

సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలోని రీచ్–8లో పాపకొల్లు పరిధిలో టన్నెల్ నిర్మాణం ప్రతిపాదించారు. 110.475 కి. మీ నుంచి 112.434 కి. మీ వరకు నిర్మించాల్సిన ఈ టన్నెల్ పొడవు 1.959 కిలోమీటర్లు. గుట్టల ప్రాంతాన్ని దాటుతూ ప్రధాన కాలువ నీటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సొరంగం కీలకమైన మార్గంగా ఉండనుంది. ప్రధాన కాలువలోని ఈ లింక్ పూర్తికాకుండా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం పూర్తిస్థాయిలో కొనసాగించడం సాధ్యం కాకపోవచ్చు. అందుకే పాపకొల్లు టన్నెల్ నిర్మాణం సీతారామ ప్రాజెక్టు నీటి సరఫరా వ్యవస్థలో కీలక ముడిగా మారింది.

### అలైన్‌మెంట్.. భూసేకరణే అసలు ముడి

టన్నెల్ నిర్మాణానికి నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారం భూముల గుర్తింపు, సర్వే, భూసేకరణ, పరిహారం చెల్లింపు, నిర్మాణ సంస్థకు భూమి అప్పగింత వంటి ప్రక్రియలు పూర్తికావాల్సి ఉంటుంది. అయితే పాపకొల్లు పరిధిలో ప్రాజెక్టుకు అవసరమైన భూముల సేకరణపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. అలైన్‌మెంట్ ప్రకారం మొత్తం ఎంత భూమి అవసరం? ప్రభుత్వ, పట్టా, అటవీ భూములు ఎంత? సర్వే ఎంతవరకు పూర్తయింది? ఎంత భూమి సేకరించారు? ఎంత భూమికి పరిహారం చెల్లించారు? నిర్మాణ పనులకు ఎంత భూమి అప్పగించారు? ఇంకా ఎంత భూమి పెండింగ్‌లో ఉంది? అనే అంశాలపై అధికారిక ప్రోగ్రెస్ వివరాలు వెల్లడించాల్సి ఉంది.

### 19ఆర్.. ప్రధాన కాలువ నుంచి ఆయకట్టుకు తొలి దారి

జూలూరుపాడు మండలంలో సీతారామ జలాల పంపిణీకి 19ళి డిస్ట్రిబ్యూటరీ కీలక భాగం. ఇది సీతారామ ప్రధాన కాలువలోని 100.225 కి. మీ వద్ద ప్రారంభమై, 0.000 కి.మీ నుంచి 14.125 కి. మీ వరకు నిర్మించాల్సి ఉంది. మొత్తం 14.125 కిలో మీటర్ల పొడవు కలిగిన ఈ డిస్ట్రిబ్యూటరీ ద్వారా సంబంధిత ఆయకట్టు ప్రాంతాలకు నీటిని మళ్లించాల్సి ఉంటుంది. 19ళికు అనుసంధానంగా అవసరమైన మైనర్లు, సబ్‌మైనర్లు, సీఎం–సీడీ పనులు కూడా చేపట్టాల్సి ఉంటుంది. ప్రధాన కాలువ నుంచి విడిపోయే నీరు ఈ పంపిణీ వ్యవస్థ ద్వారా చివర సాగుభూములకు చేరుతుంది.

### 20ఆర్.. మరో కీలక పంపిణీ మార్గం

20ళి డిస్ట్రిబ్యూటరీ ప్రధాన కాలువలో 101.400 కి. మీ వద్ద ప్రారంభమవుతుంది. ఇది 0.000 కి. మీ నుంచి 15.500 కి. మీ వరకు నిర్మించాల్సి ఉంది. అంటే ఈ భాగం మొత్తం పొడవు 15.500 కిలో మీటర్లు. 20ళి ద్వారా కూడా సంబంధిత ఆయకట్టు ప్రాంతాలకు నీటిని తరలించడంతోపాటు, దాని కింద మైనర్లు, సబ్‌మైనర్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ పూర్తయితేనే డిస్ట్రిబ్యూటరీ స్థాయి నుంచి నీరు మరింత చిన్న కాలువల ద్వారా రైతుల పొలాలకు చేరుతుంది.

### టన్నెల్ లేకుండా.. డిస్ట్రిబ్యూటరీలకు ప్రయోజనం ఎంత

ప్రధాన కాలువలో నీరు ముందుకు సాగేందుకు అవసరమైన కీలక టన్నెల్ పూర్తికాకపోతే కిందిస్థాయి పంపిణీ వ్యవస్థ నిర్మాణం పూర్తయినా దాని పూర్తి ప్రయోజనం అందకపోవచ్చు. అందుకే ఒకవైపు పాపకొల్లు టన్నెల్ నిర్మాణం, మరోవైపు 19ళి, 20ళి డిస్ట్రిబ్యూటరీల పనులు, వాటి కింద మైనర్లు–సబ్‌మైనర్ల నిర్మాణం సమాంతరంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

### ప్రతి ఎకరానికీ జలాలే లక్ష్యం.. మరి గేట్‌వే ఎప్పుడు

జూలూరుపాడు మండల రైతులు సీతారామ ప్రాజెక్టుపై భారీ ఆశలు పెట్టుకున్నారు. వర్షాధార సాగు కష్టాలకు గోదావరి జలాలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారు. కానీ ప్రతి ఎకరాకు నీరు చేరాలంటే ప్రధాన కాలువ పూర్తిగా పనిచేయాలి.. ప్రధాన కాలువ పనిచేయాలంటే పాపకొల్లు టన్నెల్ కీలక లింక్...టన్నెల్ నుంచి జలాలు ముందుకు సాగితేనే డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లు, సబ్‌మైనర్ల ద్వారా నీరు ఆయకట్టుకు చేరాలి. అందుకే ప్రస్తుతం రైతుల దృష్టి మొత్తం పాపకొల్లు టన్నెల్ నిర్మాణం, దాని అలైన్‌మెంట్, భూసేకరణ పురోగతిపైనే ఉంది. భూసేకరణ ముడి ఎప్పుడు వీడుతుంది? టన్నెల్ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి? 1.959 కి.మీ. సొరంగం ఎప్పటికి పూర్తవుతుంది? 19ఆర్, 20ఆర్ డిస్ట్రిబ్యూటరీలకు నీరు ఎప్పటికి చేరుతుంది? ఇవే ప్రశ్నలు మండల ప్రజానీకం, మండల రైతాంగం మదిలో మెదలుతున్నాయి.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**1,58,144 మంది ఓటర్ల విచారణ పూర్తి**

**ఫారం6 పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 14: (ప్రభాతవార్త)**
ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమం, ఎమ్మెల్సీ ఓటరు జాబితా నమోదుపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,75,841 నోటీసులకుగాను ఇప్పటివరకు 1,630 నోటీసుల పంపిణీ మాత్రమే



పెండింగ్‌లో ఉన్నాయని 99.07 శాతం నోటీసుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. 1,58,144 మందికి విచారణ పూర్తి చేశామని వెల్లడించారు.

మిగిలిన విచారణలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని, ఓటర్ల నుంచి స్వీకరించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### ఫారం6 దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి:

జిల్లాలో ఫారం6కు సంబంధించి మొత్తం 6,435 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి పరిష్కారంపై ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి వచ్చే వారంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు జిల్లాలో సుమారు 27 వేల మంది నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలో 84 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. ఈసారి కనీసం 2 లక్షల మంది గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు.

నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి, నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అన్నారు.

### మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియపై సామాజిక మాధ్యమాలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించి, ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, భారత రాష్ట్ర సమితి ప్రతినిధులు బి. వేణుగోపాల్, ఎం. రమేష్, ఏ. సతీష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, సీపీఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.